మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను


నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :322 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 22-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

# కలసి నడుద్దాం

## నవ ప్రపంచాన్ని నిర్మిద్దాం

తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచ దేశాలకు తెలియజేశారు. జపాన్ పర్యటనలో భాగంగా ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం పాల్గొంది. ఈ ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్? పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. జపాన్‌తో ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాలిక భాగస్వామ్యంగా మార్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తెలంగాణ–జపాన్ భాగస్వామ్యంతో భవిష్యత్తు ప్రణాళికలకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంలో సులభతర పారిశ్రామిక విధానం, స్థిరమైన పాలన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఉన్నాయని జపాన్ కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉత్పత్తులు తయారు చేసి భారత మార్కెట్‌తో పాటు ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చని జపాన్ కంపెనీలకు సూచించారు. దీంతో తెలంగాణ%–%జపాన్ సంబంధాలు మరింత బలపడతాయని, ఒసాకా బేలో ఉదయించే సూర్యోదయంలా కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని సీఎం అన్నారు. ఒసాకాతో పాటు ప్రపంచంతో కలిసి నవ ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.తెలంగాణ ఇప్పటికే ఐటీ, బయోటెక్నాలజీ రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, టెక్స్టైల్స్ రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్ సమీపంలో 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణంలో ఉందని, ఇది ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీ ఆధారంగా రూపుదిద్దుకుంటోందన్నారు. ఈ సిటీలో మారుబెని కార్పొరేషన్‌తో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజధాని సమీపంలో ఓడరేవులతో అనుసంధానించేలా డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది ఎగుమతులకు మార్గాన్ని వేగవంతం చేస్తుందని వెల్లడించారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా నది తీరాన్ని అర్బన్ గ్రీన్‌వేగా అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాల నుండి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నైపుణ్య శిక్షణతో పాటు క్రమశిక్షణకు అద్దంపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలకంగా నిలుస్తుందని ఆయన వివరించారు.

## మాజీ మంత్రి కేటీఆర్‌కు బిగ్ రిలీఫ్..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. అయితే, రూ.లక్షన్నర కోట్లతో చేపడుతోన్న మూసీ ప్రాజెక్ట్ దేశంలో అతిపెద్ద కుంభకోణం అంటూ ఉట్నూర్‌లో జరిగిన ఓ సభలో కేటీఆర్ ప్రస్తావించారు. దేశంలో రాబోయే ఎన్నికలకు కావలసిన నిధుల కోసం కాంగ్రెస్ మూసీ ప్రాజెక్టును వాడుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు కేటీఆర్ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపాయి. కేటీఆర్ తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేటీఆర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కంప్లైంట్‌లో పేర్కొన్నారు. దీంతో గత ఏడాది సెప్టెంబర్ 30వ తేదీన ఉట్నూరు పోలీసులు కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలని మాజీ మంత్రి కేటీఆర్ ఇటీవల హైకోర్టును ఆశ్రయించారు. కేసుపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇరువైపుల వాదనలు విన్న తర్వాత కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది.



## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత –



పోప్ ఫ్రాన్సిస్ ఇక లేరు. సోమవారం ఉదయం పోప్ మరణించారని వాటికన్ వర్గాలు ప్రకటించాయి. పోప్? తన జీవితమంతా చర్చి సేవకు అంకితమయ్యారని వెల్లడించాయి.

1936 డిసెంబర్? 17న అర్జెంటీనాలో జన్మించిన ఆయన, 2013లో 266వ పోప్?గా నియమితులయ్యారు. లాటిన్ అమెరికా దేశాల నుంచి పోప్?గా నియమితులైన తొలి వ్యక్తిగా ఆయన నిలిచారు. పోప్? ఫ్రాన్సిస్? పేదల పట్ల ఎంతో దయతో ఉండేవారు. ఆయన పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించేవారు, వాతావరణ మార్పుల పట్ల ఆందోళన వ్యక్తం చేసేవారు.వాస్తవానికి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఫ్రాన్సిస్? యువకుడిగా ఉన్నప్పుడే ఆయన ఊపిరితిత్తుల్లోని ఓ భాగాన్ని తొలగించారు. 2025 ఫిబ్రవరిలో ఆయన శ్వాసకోశ సమస్యలతో జెమెల్లి ఆసుపత్రిలో చేరారు. అది డబుల్ న్యుమోనియాగా మారింది. ఆయన 38 రోజులపాటు ఆసుపత్రిలోనే ఉండి, తరువాత కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. అయితే తన అధికారిక నివాసానికి వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం, పోప్ ఫ్రాన్సిస్?– సెయింట్ మేరీ మేజర్ బాసిలికాకు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈ ఏప్రిల్? 20న (ఆదివారం) ఆయన ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు సందేశం కూడా ఇచ్చారు. కాగా ఇప్పుడు 88 ఏళ్ల వయస్సులో ఆయన మరణించారు.

పోప్ చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఈస్టర్ సందర్భంగా చాలా రోజు తర్వాత ఆయన ప్రజల్లోకి వచ్చారు. దాదాపు నెల రోజుల పాటు ఆసుపత్రి చికిత్స తర్వాత పోప్ మార్చి 24న తన నివాసం కాసా శాంటా మార్టాకు తిరిగి వచ్చారు. ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చిన తరువాత తనను చూడాటానికి వచ్చిన ప్రజలకు కూడా ఆయన ఆశీర్వాదం అందించారు.

## తెలంగాణలో మళ్లీ గెలిచే పార్టీ ఏది..?



తెలంగాణలో మళ్లీ గెలిచే పార్టీ ఏది? అధికారంలోకి వచ్చేది ఎవరు? నేతలు మాత్రం ఇప్పటి నుంచే కర్చీఫ్ వేసుకుంటున్నారు. మళ్లీ సీఎం అయ్యేది తానే అని రేవంత్ అంటుంటే.. కేసీఆర్ సీఎం కావడం చారిత్రక అవసరమని గులాబీ పార్టీ అంటోంది. పవర్ గేమ్‌లో రెండు పార్టీల డైలాగ్ వార్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించతలపెట్టిన సభను విజయవంతం చేసేందుకు భారీ కసరత్తు చేస్తోంది గులాబీ పార్టీ. ఈ క్రమంలో శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు ఆ పార్టీ అగ్రనేతలు. పార్టీకి మళ్లీ పాత ఊపు తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా నేతలతో తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల, రాజేంద్రనగర్‌లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి, పార్టీని గెలిపించుకునేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయడంలో విఫలమైందన్నారు. అభివృద్ధి చేయకపోగా.. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి ఆనవాళ్లను చెరిపేయాలని చూస్తోందన్నారు. అందుకే మరోసారి కేసీఆర్ రావడం చారిత్రక అవసరమని అంటున్నారు.తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కేసీఆర్ అధికారంలోకి రావాలంటున్నారు కేటీఆర్. అయితే తాము వచ్చింది ఐదేళ్ల కోసం కాదు, పదేళ్ల కోసమని అంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మార్చి 30న సొంత నియోజకవర్గంలో పర్యటించిన సీఎం.. పదేళ్ల పాటు సీఎం సీట్లో ఉండేది తానేనని ప్రకటించారు. తెలంగాణలో ఎన్నికలకు మరో మూడేన్నరేళ్ల సమయం ఉంది, నేతలు మాత్రం ఇప్పటి నుంచి రేపటి కోసం కాలు దువ్వుతున్నారు.

## ఈసీపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

అమెరికా పర్యటనలో ఉన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల కమిషన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసీలో వ్యవస్థాగతంగా ఏదో భారీ లోపం ఉందని ఆరోపించారు. బోస్టన్‌లో స్థానిక భారత సంతతి వ్యక్తులను ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో రాహుల్ గాంధీ ఈ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు, ఓటింగ్ సరళిని ఉదహరించారు."మహారాష్ట్రలోని వారి కంటే ఎక్కువ మంది ఎన్నికల్లో ఓటు వేశారు. సాయంత్రం 5.30 నుంచి 6.30 మధ్య 65 లక్షల మంది ఓటు వేశారు. ఇది భౌతికంగా అసాధ్యం. ఈసీ

2లో



# ఈసీపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

రాజీ పడినట్టు దీంతో స్పష్టమవుతోంది. వ్యవస్థలో ఏదో భారీ లోపం ఉంది" అని అన్నారు. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో తయారీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై గతంలోనే ఈసీ స్పందించింది. జనవరి 6-7 న ప్రకటించిన స్పెషల్ సమ్మరీ రివిజన్ జాబితాకు సంబంధించి రీప్రజెంటేషన్ పిపుల్స్ యాక్ట్ సెక్షన్ 24 కింద అప్పీల్స్ గానీ సెక్షన్ 22 కింద ఓటర్ల జాబితాలో సవరింపులు, లేదా కొత్త వారిని చేర్చుకోవడం వంటి అభ్యర్థనలేవీ పెద్దగా రాలేదు" అని ఈసీ వర్గాలు తెలిపాయి. ఈసీ ప్రకారం, ఓటర్ల జాబితాను సమీక్షించి ముసాయిదా జాబితాను విడుదల చేయడాన్ని స్పెషల్ సమ్మరీ రివిజన్ అంటారు. ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహిస్తారు. ఇందులో కొత్తగా అర్హులైన ఓటర్లను చేర్చుకోవడం, డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన వారిని జాబితా నుంచి తొలగించడం చేస్తుంటారు. మహారాష్ట్రలో కేవలం 89 అప్పీల్స్ వచ్చినట్టు ఈసీ పేర్కొంది.ఇక రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. భారతీయుల నమ్మకాన్ని రాహుల్ పొందలేక పోయారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్**




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 21: తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో జరిగే పోషణ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల పిల్లలు అనేక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయానందం ఎంపీడీవో శేషు కుమార్, సిడిపిఓ శ్రీజ మండల వైద్యాధికారిని అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

## విజయవంతంగా జాబ్ మేళా

## విశేషంగా పాల్గొన్న ఉద్యోగార్థులు






పాలకుర్తి (నమస్తే హైదరాబాద్ )పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల నుంచి భారీగా తరలివచ్చిన ఉ ద్యోగార్థులునియోజకవర్గం నుంచే గాక, జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు నిరుద్యోగులుజాబ్ మేళాలో ఇంటర్వ్యూలు చేసిన ఎం ఎన్ సి లు సహా 100 కంపెనీలు అనేక మందికి ఉద్యోగాలు కల్పించిన కంపెనీలు,

ఒక్కో కంపెనీ కౌంటర్ వద్దకు వెళ్ళి, ఉద్యోగాల ఎంపికను స్వయంగా పరిశీలించిన ఎర్రబెల్లి.

ఉద్యోగార్థులతో ముచ్చటించి, వారి అర్హతలు, అవకాశాలపై చర్చించిన దయాకర్ రావు.

ఆయా కంపెనీలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు,

ఆయా కంపెనీల ప్రతినిధులు, పార్టీ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు,

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ మరియు బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో పాలకుర్తిలోని బృందవన్ గార్డెన్ నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మల్టీ నేషనల్ కంపెనీలు సహా మొత్తం 100 వివిధ కంపెనీలు పాల్గొనగా, 5000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి అవకాశాలు ఉండగా, ఆయా ఉద్యోగాల కోసం వేలాదిగా ఉద్యోగార్థులు తరలివచ్చారు. కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల, తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాల ఉద్యోగార్థులకు ఈ మేళా నిర్వహించగా, ఆయా మండలాల నుంచేగాక, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వేలాదిగా యువతీ యువకులు తరలి వచ్చి, ఇంటర్వ్యూలలో పాల్గొన్నారు. వాళ్ళందరికీ ఆయా కంపెనీల ప్రతినిధులు ఓపికగా ఇంటర్వ్యూలు చేశారు. వారి అర్హతలు, ఇంటర్వ్యూలను ఎదుర్కొన్న తీరుతెన్నులు, అవకాశాలను బట్టి అనేక మందికి ఈ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ఈదురి ఐలయ్య, నర్సింహ నాయక్, మాజీ జడ్పీటీసీలు పస్నూరి శ్రీనివాస్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి, మంగళపల్లి శ్రీనివాస్, సుధీర్, మాజీ ఎంపిపిలు నల్లా నాగిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీ నాయక్, కారుపోతుల వేణు, ముస్కు రాంబాబు, ఎన్నమనేని శ్రీనివాస్, సంజయ్, మాచర్ల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు మరో సవాల్.. సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ దాడులు..

మత్తు ముఠా నుంచి పోలీసులకు మరో సవాల్ ఎదురవుతోంది. ఇప్పటివరకు డ్రగ్స్, గంజాయి ముఠా ఆట కట్టించిన పోలీసులకు.. ఇంజక్షన్ల రాకెట్ రూపంలో మరొక పరీక్ష ఎదురవుతోంది. హైదరాబాద్‌లో నిషేధిత ఇంజెక్షన్లు కలకలం సృష్టించాయి. హైదరాబాద్ చదర్ ఘాట్, బండ్లగూడాలో సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి.. నిషేధిత ఇంజెక్షన్ల విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు. నిందితుల నుంచి 120 మెఫెన్ టెర్మిన్ ఇంజెక్షన్ సిసలు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈజీ మనీకి అలవాటు పడ్డ మలక్‌పేట్‌కి చెందిన యవార్ హుసైన్ నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. 50 నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తుండగా పట్టుకున్నారు. నిందితుడిని చదర్ ఘాట్ పోలీసులకు అప్పగించారు. మరో కేసులో బండ్ల గూడాకి చెందిన మొహ్మద్ సల్మాన్, అబ్దుల్ వాలి నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందించింది.దీంతో రంగంలోకి దిగిన సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులు 70 నిషేధిత ఇంజెక్షన్లు విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని బండ్ల గూడా పోలీసులకు అప్పగించారు. ఏ మందులను అయినా ఔషధ నియంత్రణ సంస్థ అనుమతి లేకుండా ఉత్పిత్తి చేయడం, విక్రయించడం నేరం. వీటితో ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు హెచ్చరిస్తున్నా.. ఈజీ మనీకి అలవాటు పడ్డ ముఠాలు వీటితో దందా చేస్తున్నాయి. యువతను లక్ష్యంగా చేసుకుని ఈ దంతా చేస్తున్నట్లు తెలుస్తోంది. కాన్పులు, శస్త్ర చికిత్సల సమయంలో రోగికి నొప్పుల బాధలు తెలియకుండా ఈ ఇంజక్షన్లు వాడతారు.

# ఘట్కేసర్ శివార్లో దొంగల బీభత్సం



ఘట్కేసర్ ఏప్రిల్ 20 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ గ్రామం లో జగత్ స్వప్న గేటెడ్ కమ్యూనిటీ లో 19 ఏప్రిల్ 2025 అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆరు ఇండ్లలో తాళాలు పగలగొట్టి ఒక ఇంట్లో బంగారు ఆభరణాలు, మిగతా ఐదు ఇండ్లలో విలువైన వస్తువులు ఏం పోలేదని తెలిపారు. దొంగలు అర్ధరాత్రి దాటిన తర్వాత కమ్యూనిటీ వెనకాల ఉన్న గోడ ద్వారా వచ్చినట్లు తెలిసింది. ఫిర్యాదుదారుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# చీకట్లో ఘట్కేసర్ మున్సిపల్ సిబ్బంది




ఘట్కేసర్ ఏప్రిల్ 20 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ మున్సిపాలిటీలో పవర్ బ్యాక్అప్ లేకపోవడం వల్ల మున్సిపల్ సిబ్బంది విద్యుత్ అంతరాయం వల్ల వారి యొక్క పనులు నిలిపివేయాల్సి వస్తుంది. కరెంటు కోతల వలన పనులు ఆలస్యంగా జరగడంతో, ఘట్కేసర్ ప్రజలు మున్సిపల్ కమిషనర్ ను మున్సిపాలిటీలో ఒక పవర్ బ్యాక్అప్ తేవాల్సిందిగా కోరుతున్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలకు కొమ్ముకాస్తున్న డీఈఓ పై చర్యలు తీసుకోవాలి

## ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 21: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్న డిఈఓ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో ఉన్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు తప్పుడు ప్రచారాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొవలని కోరుతూ సోమవారం అదనపు కలెక్టర్ రాంబాబు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ సూర్యపేట జిల్లాలో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు. అనుమతులు లేకుండానే తప్పుడు పద్ధతుల్లో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల రూపంలో వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని అన్నారు.ఇదే విషయమై మా విద్యార్థి సంఘంగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన డిఇఓ అశ్రద్ధ చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడనీ అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజు వసూలు చేస్తూ తప్పుడు ర్యాంకులను చూపిస్తూ తల్లితండ్రులను అయోమయానికి గురిచేస్తూ మోసం చేస్తున్నాయని అన్నారు. అలాంటి విద్యాసంస్థలపై డిఈఓ ఎలాంటి చర్యలు తీసుకోకుండా కార్పొరేట్,ప్రైవేటు విద్యాసంస్థలు ఇచ్చే తాయిలాలకు అలవాటు పడి వాటిని యదేచ్చగా నడిచేలా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.తక్షణమే కలెక్టర్ స్పందించి డిఈఓ పైన తక్షణమే చర్యలు తీసుకొని టెర్మినేట్ చేయాలని, అదే విధంగా అనుమతులు లేకుండా ముందస్తుగా అడ్మిషన్స్ చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్యు) తరఫున డిప్యూటీ కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్, ఐతరాజు నవీన్,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల కాపరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి క్యామ మల్లేశం



**రాజపేట ఏప్రిల్ 21 రాయల్ పోస్ట్ ప్రతినిధి....**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల్ రేణిగుంట గ్రామంలో మొన్న కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడటంతో రైతుబండి మల్లయ్య కు చెందిన 50 గోర్లు,మేకలు మృతి చెందగా గొర్రెల కాపరిని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేశం సోమవారం పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా క్యామ మల్లేశం మాట్లాడుతూ పిడుగుపాటుకు జీవాలు కోల్పోయిన గొర్రెల కాపరికి ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సట్టు తిరుమలేష్, కర్రే వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల కురుమ సంఘం అధ్యక్షులు వస్పరి సుధాకర్, మాజీ జడ్పీటీసీలు సుబ్బురు బీరుమల్లయ్య, తోటకూరి అనురాధ, నాయకులు గవ్వల నరసింహులు, గుంటి మధుసూదన్ రెడ్డి, బూరుగు భాగ్యమ్మ, నర్సిరెడ్డి, జెల్లీ నర్సింహులు, నర్సింగ్ రావు రాకెల శ్రీనివాస్, మంగ వెంకటేష్, రేగు సిద్దులు, మరల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యంపై అవగాహన ఉండాలి: ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్



**రాజపేట ఏప్రిల్ 21 రాయల్ పోస్ట్ ప్రతినిధి....** మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు మన దేశ భిన్నత్వంలో ఏకత్వం చిత్రాలను గీసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ మత సామరస్యంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని,భారతదేశం విభిన్న సంస్కృతులు, సంప్రదాయలకు నిలయమన్నారు. వందల ఏండ్ల నుంచి ఇక్కడ అనేక రకాల ప్రజలు అన్యోన్యంగా కలిసి ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులకు చిన్ననాటి నుంచే మతసామరస్యంపై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్షం.. అపార నష్టం

ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కళ్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు.

## అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలను వెంటనే విరమించుకోవాలి

### పేర్ల నాగయ్య అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 21:**
భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాల కోసం భారతదేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేమ్స్ వ్యాన్స్ తన పర్యటన వెంటనే విరమించుకొని వెనక్కి వెళ్లిపోవాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసమానుల మధ్య సమాన పోటీ ఎప్పటికీ న్యాయసమ్మతము కాదని,అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలకు కూడా అలాంటివే అని ఆయన అన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగం, చేపల పెంపకం, వాణిజ్య రంగాలలో ఒప్పందాలు చేసుకొనుటకు భారత్లో పర్యటిస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేమ్స్ వ్యాన్స్ భారతదేశంలో చేసుకొనే ఒప్పందాలు భారత్ ను అమెరికాకు తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయన్నారు. స్వేచ్ఛ వాణిజ్యం పేరుతోటి వ్యవసాయ రంగం, చేపల పెంపకం తదితర విషయాలలో ఒప్పందలు చేసుకోవడం అంటే భారతదేశాన్ని, దేశ సంపదను దోచుకునే కుట్ర లో భాగమే అని అన్నారు.



భారతదేశాన్ని తాకట్టు పెట్టడం, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టడం లాంటి కార్యక్రమాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశ అమ్మకానికి లేదని ఈ ఒప్పందం చేసుకోవడం అంటే భారతదేశాన్ని తాకట్టు పెట్టడమే అని అన్నారు. అందుకే వెంటనే జేమ్స్ వ్యాన్ తన పర్యటనను విరమించుకొని అమెరికా వెళ్ళిపోవాలని సూచించినారు. ప్రతి ఒక్క పౌరుడు జేమ్స్ పర్యటనలను నిరసించాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, ముజ్జిగ వెంకటేశ్వర్లు, కమటం వెంకన్న, వీరయ్య,రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : వస్పరి శంకరయ్య

**ఆలేర్ ఏప్రిల్ 21 రాయల్ పోస్ట్ ప్రతినిధి....**
హనుమకొండలోని ఎలక్కతుర్తిలో ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తన స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో గత 15 నెలలుగా కాంగ్రెస్ పార్టీ పాలన గాడి తప్పిందన్నారు. సభ ద్వారా పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా దశా నిర్దేశం చేసి , శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంఘం డైరెక్టర్ జల్లి నర్సింహులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, ఆలేరు రైతు విభాగం పట్టణ అధ్యక్షుడు జూకంటి ఉప్పలయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిమ్మి శివమల్లు, యువజన విభాగం నియోజవర్గ ఉపాధ్యక్షుడు ఆలేటి అజయ్,



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషం - మద్దులూరి మాలకొండయ్య




**నమస్తే హైదరాబాద్ :** చీరాల: సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్క రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకు న్నామన్నారు. జిల్లాలో గిరిజన ప్రజలు విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రతి మూడవ శుక్రవారం ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాలేని గిరిజన ప్రజలు, మహిళలు, విభిన్న ప్రతిభావంతుల కోసం నియోజకవర్గ స్థాయిలో ప్రజా



సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన చెప్పారు. చీరాల నియోజక వర్గంలో భూములకు సంబంధించి ఇంటిని స్థలాలు, గృహ నిర్మాణాలు, పెన్షన్లు గురించి పోలీస్ శాఖకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వచ్చాయని ఆయన అన్నారు. ఓడరేవు పంచాయితీ సిద్ధార్ కాలనీలో నిలిచి పోయిన గృహా నిర్మాణాలను ప్రభుత్వ శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ప్రజలు కోరారని ఆయన చెప్పారు. గృహ నిర్మాణ శాఖ అధికారులను పరిశీలించి రెండు రోజుల్లో నివేదికలు ఇవ్వాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చా మన్నారు. చీరాలలో కొంతమంది గిరిజనులు స్మశాన స్థలములో నివాసాలు ఉంటు న్నారని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలకు జిల్లా స్థాయి అధికారులు రావడం వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం పరిష్కారం అవుతాయని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో ఖాళీ భూములను గుర్తించి పేద ప్రజలకు ఇంటిని స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూఅధికారి జి. గంగాధర్ గౌడ్ , జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లాసాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, చీరాల తాసిల్దార్ గోపికృష్ణ, వేటపాలెం తహసీల్దార్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ ,పెద్ద తండ గ్రామాలలో సోమవారం రోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. గ్రామ తాజా మాజీ సర్పంచ్ సోక్కల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రారంభించారు.. హాజరైన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా మన తెలంగాణ రాష్ట్రంలో వరి పంట ఎక్కువ దిగుబడి అవుతుందన్నారు. మన ప్రభుత్వం వడ్లు త్వరగా కొనుగోలు చేస్తుందని కొన్న వెంటనే 3 రోజుల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేయడానికి రెండు నెలలు సమయం పట్టెదని, కేసీఆర్ వరి వేస్తే ఉరి అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు కూడా 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్లలో సన్నం బియ్యంతో అన్నం పెడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు ధారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని, రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పిఏసిఎస్ చైర్మన్లు .

బాలకృష్ణ, గురు శ్రీశైలం, సత్యనారాయణ, సుగ్రీవ చారి, సద్గురు, హరినాథ్, రాజు గ్రామ ప్రజలు రైతులు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా షిరిడి సాయిబాబా శిఖర స్థాపన

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్
- సాయిబాబాను దర్శించుకుంటున్న వేలాది మంది భక్తులు
- ధన్యవాదాలు తెలిపిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బీజ్జల మంజుల వెంకటేశ్వర్లు గుప్తా



నమస్తే హైదరాబాద్ : సాయిబాబాను నమ్ముకున్న వారికి పట్టిందల్లా బంగారం అవుతుందని, వాళ్ల కుటుంబాలు దినదినాభివృద్ధి చెందుతుందని, శ్రీ షిరిడి సాయిబాబా మందిర వ్యవస్థాపక అధ్యక్షులు బిజ్జలా మంజుల వెంకటేశ్వర్ గుప్తా తెలిపారు. రాయగిరి మోత్కూరు మెయిన్ రోడ్ లో, చీమల కొండూరు బస్ స్టాప్ సమీపంలో ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా మందిరాన్ని ఆదివారం అఖండ జ్యోతి తో శిఖర ప్రతిష్ట, గోశాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సోమవారం వెంకటేశ్వర గుప్తా మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఈ మందిరం ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీ సాయిబాబాను నమ్ముకున్న భక్తులకు కొంగు బంగారం అవుతుందని తెలిపారు. అదేవిధంగా గోశాల తో పాటు వృద్ధుల ఆశ్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీమల కొండూరుతోపాటు, హైదరాబాద్, భువనగిరి లో అనాధ ఆశ్రమాలు ఎర్పాటు చేచేశామని తెలిపారు. భక్తులంతా శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని సందర్శించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. సాయిబాబా మందిరంలో అన్న ప్రాసనతోపాటు, అన్నిరకాల పూజలు నిర్వహించుకోవచ్చన్నారు. తమ కోరికలు విన్నవించుకొని సాయిబాబాని నమ్ముకోవాలని, నమ్మకుంటే వారి జీవితం అన్ని విధాలుగా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో, తులతూగు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సాయిబాబాను దర్శించుకుని తమ జీవితాన్ని ధన్యం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజ్జల మంజుల, బిజ్జల సుష్మ, బిజ్జల ఆదర్శ్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గ అభివృద్ధికి రూ 5 కోట్లు మంజూరు
- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత



నమస్తే హైదరాబాద్ : పేదల సంక్షేమ%శీ% కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు మంజూరీ చేయగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి మొదటి విడతగా రూ లక్ష చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సన్న బియ్యం పంపిణీతో పేద వర్గాల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా, త్వరలోనే రేషన్ కార్డులు అందించనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి పనిచేస్తుండగా, ఎస్సీ వర్గీకరణ, కుల గణన, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ, రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఖాళీ పోస్టుల భర్తీ వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ సర్కార్ అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు రెడ్డి,నక్క రాములు గౌడ్,, మాజీ కో ఆప్షన్ సభ్యులు షరీఫ్, నేతలు వూడెం శ్రీనివాస్ రెడ్డి, గుండన్నా పల్లి సత్యనారాయణ, కన్నా యాదవ్, పొద్దుటూరి వేణు, గుండు లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, శివారెడ్డి, మల్యాల భద్రయ్య, దయ్యాల యాదగిరి, పొద్దుటూరి వేణు , శేఖర్ ,ఈదుగానీ శివులు ,పెర్క నాగరాజు ,యూనుస్,శ్రావణ్ ,మన్నే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ తొండ గ్రామ శాఖ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



నమస్తే హైదరాబాద్ : తిరుమ లగిరి:సూర్యాపేటజిల్లా తుంగతుర్తినియోజకవర్గంతిరుమలగిరిమం డలం తొండ గ్రామశాఖ సిపిఐపార్టీ మహాసభ సోమవారం నాడుకామ్రే డ్ కనుక అశోక్ అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది.మహాసభ కు ఎల్లంల యాదగిరి సిపిఐపార్టీ సూ ర్యాపేటజిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రజెండా ఎగరవేసి మహాసభను ప్రారంభించారు.గత మూడు సంవ త్సరాలు గ్రామశాఖ నిర్వహించిన పోరాట కార్యక్రమాలనుగ్రామశాఖ కార్యదర్శి కనుక అశోక్ వివరించా రు.అనంతరం తొండ గ్రామశాఖ చే సిన తీర్మానాలను సభ్యులందరూ ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదిం చారు.ఈ మహాసభను ఉద్దేశించి ఎల్లముల యాదగిరిమాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాలు అవలం బిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలనిఆయ న అన్నారు. ప్రజలకు విద్య,ఉద్యో గం, వైద్యం తప్పనిసరి చేయాలని, ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన పేదప్రజలందరికీ మంజూరుచేయాలనియాదగిరిఅన్నారు.అనంతరం తొండ గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.తొండ గ్రామశాఖనూతనకార్యదర్శి గా తిపిరాల శ్రీకాంత్ ను,సహాయ కార్యదర్శిగా ఎల్లంల కొమురెల్లి ని కార్యవర్గ సభ్యులుగా ఎండి ఇక్బాల్,కనుక అశోక్ లను ఎన్నుకున్నా రు.ఈ ఎన్నిక సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు,తుంగతుర్తినియో జకవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగి రి,తిరుమలగిరి మండలకార్యదర్శి ఎస్.డి.ఫయాజ్ మియాఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరెల్ల వెంకన్న, జం పాలమల్లయ్య,జంపాలశ్రీను,ప్రజా సంఘాల నాయకులు,సిపిఐ పార్టీ సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

# వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాగానోళ్ల విజయ నియామకం

**వైస్ చైర్మన్ గా కొడిత్యాల ప్రభాకర్ గుప్తా**

**మార్కెట్ కమిటీ సమావేశం మందిరంలో బాధ్యతల స్వీకరణ**

నమస్తే హైదరాబాద్ : త్వరలోనే... సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లకు సన్మాన కార్యక్రమం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులను నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాగనోల్ల విజయ మోహన్, వైస్ చైర్మన్ గా కోడిత్యాల ప్రభాకర్ గుప్త తో పాటు పలువురు సభ్యులను నియమిస్తూ సంబంధిత వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం వంటిమామిడి మార్కెట్ కమిటీ సెక్రటరీ రేవంత్ ఆధ్వర్యంలో చైర్మన్ గా బాగనోల్ల విజయ, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, పలువురు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించగా, అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంటిమామిడి మార్కెట్ పరిధిలోని మండలాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు, పెద్ద ఎత్తున కూరగాయల సాగుకు సహకారం అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ఆర్థికంగా తోడ్పాటు అందించనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తమపై నమ్మకం ఉంచి వంటిమామిడి మార్కెట్ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అయితే త్వరలోనే... వంటిమామిడి మార్కెట్ యార్డు ఆవరణలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరుల సన్మాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. అనంతరం గజ్వేల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ బాధ్యులు శ్రీనివాస్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు వారిని ఘనంగా సత్కరించారు.



# నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే మందుల సా మేలు



నమస్తే హైదరాబాద్: తిరుమ లగిరి:సూర్యాపేట జిల్లా తుంగ తుర్తినియోజకవర్గం తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రా మానికి మంగళవారం నాడు నీటి పారుదల పౌరసరఫర శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారని తుంగతుర్తిశాసనసభ్యులుమందు ల సామేల్ తెలిపారు.సోమవారం నాడు తిరుమలగిరి మండల కేం ద్రంలోతనక్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో శాసనసభ్యులు మందుల సామేలుమాట్లాడారు.ఈసందర్భం గాఎమ్మెల్యేసామేలుమాట్లాడుతూ మంగళవారం నాడు తాటిపాము ల గ్రామానికి దాదాపు పదహారు కో ట్ల రూపాయలతోబ్రిడ్జిశంకుస్థాపన కార్యక్రమానికి,అరవై లక్షలతో ని ర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవం, ఇరవైఐదు లక్షల సిసి రోడ్లు,ఐదు వందల కుట్టుమిషన్ల పంపిణీ కా ర్యక్రమానికి హాజరుకానున్నారని శాసనసభ్యులు సామేలు అన్నా రు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికిఘన స్వాగతం పలకాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలోతిరుమలగిరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎల్సో జ్ నరేష్,పట్టణకాంగ్రెస్అధ్యక్షుడు పేరాల వీరేష్,కాంగ్రెస్ మండల నా యకులు జిమ్మీలాల్,పి ఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, డాని యల్, కిష్టునాయక్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయ కులు కార్యకర్తలు తదితరులు పా ల్గొన్నారు.

# పోగొట్టుకున్న నగల బ్యాగును అప్పగించిన పోలీసులు




నమస్తే హైదరాబాద్ : నిడమనూరు గ్రామానికి చెందిన అన్నబోయిన శివకుమార్ తండ్రి రామలింగయ్య, హైదరాబాదులో మెడికల్ రిప్రజెంటేటివ్ గా పని చేస్తున్నాడు. ఈరోజు సోమవారం ఉదయం అందాజా 07.30 గంటల సమయంలో తన 25 తులాల వెండి, ఇతర ఆభరణాలు కలిగిన బ్యాగును చెక్ పోస్ట్ ప్రాంతంలో ఆటోలో పోగొట్టుకొని సహాయం కోసమై నిడమనూరు ఎస్ఐ సురేష్ ని సంప్రదించగా. వెంటనే నిడమనూరు ఎస్సై సురేష్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ కిరణ్ సీసీ కెమెరాల ద్వారా ఆటో ని గుర్తించి, ట్రేస్ చేసి తిరిగి అతని ఆభరణలు గల బ్యాగ్ ను తనకు తిరిగి అప్పగించినారు.

# ఆర్థిక సాయం అందజేత



నమస్తే హైదరాబాద్ : మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుంకరి రామలింగం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా హాస్పటల్ ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్, సిరికొండ జహంగీర్, కందుల నరసింహ, దుబ్బ మహేష్, కొమ్ము రాజు, సుక్క పోచయ్య, గంధమల్ల పోచయ్య, కందుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు – నేడు ఒకే వేదికపై సీతారామ ఉమామహేశ్వర కళ్యాణం



నమస్తే హైదరాబాద్ : గజ్వేల్ పట్టణంలోని ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఓవైపు రామాలయంలో వైష్ణవ ఆచార్యుల, మరోవైపు శివాలయంలో శైవుల మంత్రోచ్ఛారణల మధ్య పోటాపోటీగా పూజా కార్యక్రమాలు కొనసాగాయి. రామాలయంలో సుదర్శనాచార్యులు వైదిక నిర్వాహణలో ప్రధాన అర్చకులు బిటుకూరి శ్రీనివాసాచార్యులు, వరుణాచార్యులు వాసుదేవ పుణ్యాహవచనము, ధ్వజారోహణ, విశ్వక్సేనారాధన నిర్వహించగా, శివాలనార్చకులు మఠం వీరభద్రయ్య ఆధ్వర్యంలో వీరశైవులు ఉమామహేశ్వరునికి రుద్రాభిషేకము, భేరీ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎనిమిది శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన గజ్వేల్ రామాలయం ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధికి నోచుకోలేదు. గజ్వేల్ ఎమ్మెల్యే అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దృష్టికి గజ్వేల్ రామాలయ పునర్నిర్మాణం విషయమై పట్టణ ప్రజలు తీసుకువెళ్లారు. స్పందించిన కేసీఆర్ వెంటనే 6 కోట్ల వ్యయంతో గజ్వేల్ రామాలయాన్ని, శివాలయాన్ని కృష్ణశిలతో నిర్మించడానికి నిధులు మంజూరు చేసి వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కూడా చేయించారు. భవిష్యత్తులో ఆలయం చుట్టూ మాడవీధులను ఏర్పాటు చేసి గాలిగోపురం నిర్మాణాన్ని చేయడానికి ప్రతిపాదనలు కూడా చేయడం జరిగింది. నూతన నిర్మించిన రామాలయంలో పున ప్రతిష్ట నుంచి భక్తులు మరింత ఉత్సాహంగా ఉత్సవాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలోపట్టణ పురోహితులు దేశపతి రాజశేఖర్ శర్మ చాలా నంద బాల శర్మతో పాటు ఆలయ ప్రధాన పూజారులు ధర్మకర్తలు వంశస్థులు ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# వలిగొండ భవిత సెంటర్లో అవగాహన సదస్సు



నమస్తే హైదరాబాద్ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనోన్యాయ్ కార్యక్రమంలో భాగంగా ససోమవారం లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య లు కలిసి విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ మండల విద్యాధికారి సుంకొజు భాస్కర చారి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాలను తెలియజేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో వారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ రిసోర్స్ పర్సన్ లు సుర్వి సుజాత, కమల విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభను విజయవంతం చేయండి



నమస్తే హైదరాబాద్ : ఈనెల 29న జరిగే ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ లు సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలు యాదగిరిగుట్ట పట్టణంలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దేశాన్ని క్యాన్సర్ లాగా పట్టి పీడిస్తున్న అవినీతి లంచగొండి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం – ఏఐవైఎఫ్ పంతంగా శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నదాని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిళ్లపై రాష్ట్రం నలువైపుల జాతా నిర్వహించిందని. ప్రాణాంతక గుట్కా, పాన్ పరాగ్ ల, నిషేధం కోరుతూ గుట్కా తినకు – గుటుక్కు మనకు అని ప్రచారోద్యమంతో పోరు సల్పిందని వారు అన్నారు. గుండాయిజం రౌడీయిజం నశించాలని, నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఫ్యాక్షనిస్టులకు సీట్లు ఇవ్వొద్దు – ఓట్లు వెయ్యొద్దు అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం, ఆందోళనలు నిర్వహిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడిగే సుదర్శన్, పవన్ కుమార్, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలు ముద్దు




నమస్తే హైదరాబాద్ : ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని గేజిటెడ్ హెచ్ఎం రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా అర్హతలు, సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ప్రభుత్వ పాఠశాలలో బోధన నిర్వహిస్తున్నట్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ అందజేస్తున్నట్లు, మధ్యాహ్న ఉచిత భోజనము వారానికి మూడు గుడ్లు, రుచికరమైన భోజనం అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యాసన స్థాయి మెరుగు కోసమై ఇంటింటికి సందర్శన, జిల్లా స్థాయిలో సైన్స్ ఫెయిర్ లో బహుమతులు, అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి ప్రభుత్వ విప్



నమస్తే హైదరాబాద్ : వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్, పెద్ద తండా, గంధమల్ల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లను అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ,ఏవో ఉమాశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ సర్పంచులు సోక్కుల మోహన్ రెడ్డి, సోమల్ల వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,ఓబీసీ జిల్లా కార్యదర్శి దేవరాజ్ పవన్ రాజ్ , బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బాలు యాదవ్ ,పలుగుల శ్రీనివాస్, పాంగల బాలకృష్ణ, నిఖిల్ గౌడ్ రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ మేనల్లుడు ఉదయ్ రాజ్, అమూల్యల రిసెప్షన్ సోమవారం కర్మన్ ఘాట్ లోని శివారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్ధన్ రెడ్డి, నరసయ్య గూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల మధు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గౌడ సంఘం అధ్యక్షులు కల్లెం బాల శంకర్, తుమ్మల పద్మనాభం, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల మురళి, తుమ్మల సంతోష్ కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు ఎలిమినేటి సంతోష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజనులతో కలిసి సన్న బియ్యం భోజనం చేసిన ప్రభుత్వ విప్

నమస్తే హైదరాబాద్ :
తుర్కపల్లి మండలం మోతీరామ్ తండాలో గిరిజనులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం గిరిజనులకు, పేదలకు ఒక వరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు .రైతులందరికీ రుణమాఫీ, రైతుబంధు అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూభారతి తీసుకొచ్చినట్టు తెలిపారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి ,ఏవో ఉమాశ్రీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మాజీ సర్పంచులు సోక్కుల మోహన్ రెడ్డి, సోమల్ల



వెంకటేశం, ఏలగల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్, బొత్త రాములు, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, ఓబీసీ జిల్లా కార్యదర్శి దేవరాజ్ పవన్ రాజ్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రఘు ,యూత్ అధ్యక్షుడు రమేష్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ గంజ్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ...

### హాజరైన మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి.



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ గంజ్ ఉన్నత పాఠశాల ఆవరణలో కేంద్ర పథకం పీఎం శ్రీ ఎంపికలో భాగంగా భువనగిరి పట్టణ ప్రభుత్వ గంజ్ పాఠశాలలో సోమవారం రోజు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అభివృద్ధి అధికారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల చేతుల మీదిగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి పాఠశాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత కొన్ని సంవత్సరం నుండి ఎన్నడూ నిర్వహించని విధంగా ఈరోజు పిఎం శ్రీ పథకం ద్వారా మన పాఠశాల ఎంపిక కావడం జరిగింది. పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విహారయాత్రలు వంటి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ప్రభాకర్ , ఏఏపిసి చైర్మన్ నాగమణి , గంజ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ రావు , మాజీ విద్య కమిటీ చైర్మన్ కిరణ్ , యెల్లంకి పురుషోత్తం రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఏవి ఎస్ఎస్ మూర్తి , విజయశ్రీ , రమణ , ఉపేంద్ర , మల్లేష్ , విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కష్టం దళారుల పాలు




నమస్తే హైదరాబాద్ : రైతుల కష్టం దళారుల పాలవుతోంది. ఆరుగాలం శ్రమించి వరి దాన్యం పండించిన రైతులు ఓ వైపు పంటలను రక్షించుకోవడానికి మరో వైపు ఆకాల వర్షం నుంచి కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ఆకాల వర్షం కారణంగా రైతులు ఈ యాసంగిలో ముందస్తుగా కోతలు నిర్వహించారు.దీంతో ఆలేరు మండలంలో పలు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యం కుప్పలు పోసి కాంటాల కోసం ఎదురు చూస్తున్నారు. మరి కొందరు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. వ్యాపారులు నేరుగా రైతుల వద్దకే వచ్చి మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేస్తున్నారు. కొందరు కోతలు కోయగానే నేరుగా ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. క్వింటాల్‌కు 1760 రూపాయలకే అమ్ముకుని నష్టపోతున్నారు. పగలంతా నిప్పుల కొలిమిలా ఎండలు కొడుతుంటే రాత్రి వేళ వాతావరణం చల్లబడుతోంది, ఎప్పుడు వర్షం పడుతుందోనని భయం రైతులను వెంటాడుతోంది. ఆలేరు మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చిరుజల్లులు కురవడంతో ఆందోళన చెందారు. ప్రస్తుతం సాయి గూడెం, మందన పల్లి, కొల్లూరు, గుండ్లగూడెం, సారాజిపేట, టంగుటూరు,గ్రామాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే పలు గ్రామాల్లోని కేంద్రాలన్ని దాన్యం కుప్పలతో నిండిపోయాయి. ఆకాల వర్షాల భయంతో పలువురు రైతులు పగలంతా ధాన్యాన్ని అరబెట్టి సాయంత్రం కాగానే టార్పాలిన్లు కప్పుకుంటున్నారు. రైతులను మాచర్ల పేరుతో వేధింపులు చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు.

## ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు అవగాహన కల్పించిన సీనియర్ సిటిజన్స్

నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో, వయోవృద్దుల సంక్షేమ చట్టం %ు% నియమావలి సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ రాఘవాపురం, గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అతికించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఆలేరు మండల శాఖ అధ్యక్షులు చింతకింది మల్లయ్య, జిల్లా ఎగ్జిక్యూట్ నెంబర్ బొమ్మ కంటి లక్ష్మీనారాయణ, కొలనుపాక గ్రామ అధ్యక్షులు గాదె రాజిరెడ్డి, లు మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలే పోషణ కల్పించి ఏలూరు రాకుండా చూసుకోవాలని వారు అన్నారు. వృద్ధాశ్రమంలో చేర్పించవద్దని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కూరెళ్ళ. తిరుమల చారి, సంగు.రవీందర్, యాట. రాములు, శీలం. రాంరెడ్డి, బండ. పాపయ్య, నమిలె. రాజయ్య, బండ ఐలయ్య, కల్లూరి. రామిరెడ్డి, పసుపు నూరి.రవీందర్,



మేకల. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ మృతి.. స్పందించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్...

నమస్తే హైదరాబాద్ : మోటకొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను , జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అవుట్ పేషంట్ ఇన్ పేషెంట్ రిజిస్టర్స్, అన్ని రకాల ల్యాబ్ రిజిస్టర్స్, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, టిబి రిజిస్టర్స్ ను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి. వైద్యాధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ మోజస్ రాజ్, హెచ్ఈఓ నరసింహ, సూపర్వైజర్ సుగుణ, ఫార్మసిస్ట్ మమత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సిస్టర్ సుభాషిని ,ఎల్డిసి సందీప్, తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికై ఆలేరు ఎమ్మెల్యే కి వినతి పత్రం....

## దాసరి పాండు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



నమస్తే హైదరాబాద్ : సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ బొమ్మలరామారం మండలంలో ఏళ్ల తరబడిగా మండలంలో ప్రజలు స్థానిక సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారని రైతులు తమ భూమికి పట్టా సర్టిఫికెట్ కావాలని భూములు పట్టా చెయ్యాలని బొమ్మలరామారం మండలంలో లింకు రోడ్ల సమస్యలు పరిష్కరించాలని మండల పరిధి నుండి గ్రామాలకు వెళుతున్న తారు రోడ్లు సిసి రోడ్లు గుంతలమైపోయిన పట్టించుకోవడంలేదని వెంటనే పరిష్కారం చేయాలని సాగు త్రాగునీటి సమస్య పరిష్కారం కావడం కోసం అవకాశమున్న మేడ్చల్ జిల్లాలో ఉన్న శామీర్పేట చెరువును రిజర్వాయర్ చేయాలని మండలానికి వెయ్యిల ఎకరాల భూమికి సాగుకు ఉపయోగపడుతుంది యాభై సర్వే నెంబర్లు ఉన్న వందల ఎకరాల భూములకు ప్రభుత్వం ఇచ్చిన వందల ఎకరాల భూములు రైతులకు పట్టా పుస్తకాలు ఇవ్వకుండా భూములు డబుల్ రిజిస్ట్రేషన్ చేసినారని నిజమైన రైతులకు పట్టా చేసి పాస్ పుస్తకాలు ఇవ్వడంలో ఇబ్బందులు ఇబ్బందులు పెడుతున్నారని పెట్టుబడిదారులకు భూస్వాములకు స్థానిక ఉన్న రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని గతంలో ప్రభుత్వము ఇంటి స్థలాల కోసం ఇచ్చిన స్థలాల్లో పేదలు ఇల్లు నిర్మాణం చేసుకున్న నేటికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో ఇల్లు నిర్మాణం చేసుకున్న నేటికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని మండలంలో ఉన్న క్రషర్ల వల్ల కెమికల్ ఫ్యాక్టరీల వల్ల గ్రామాల్లో మండల కేంద్రంలో బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు గోడలు పగిలిపోతున్నాయని టీవీలు వగైరా ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు డామేజ్ అవుతున్నాయని విష కాలుష్యం వల్ల ప్రజల అనారోగ్యాలకు గురవుతున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రేకల శ్రీశైలం నాయకులు ఉన్నమ్మా దేవేందర్ రెడ్డి మాసూన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి రాజు సత్యనారాయణ నరసమ్మ మున్నమ్మ పున్నమ్మ నరసమ్మ మంగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవగాహన సదస్సు...

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు సోమవారం ఉదయం 9 గంటలకు తహశీల్దార్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు గౌరవ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ శ్రీ యం.హనుమంతరావు, ఐ.ఎ.ఎస్., లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, భూ భారతి చట్టం రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పిస్తుందని, భూ సంబంధిత లావాదేవీలను సులభతరం చేస్తుందని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు తమ భూముల రికార్డులను పారదర్శకంగా తెలుసుకోవచ్చని, తద్వారా మోసాలు జరిగే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీ యం.హనుమంతరావు మాట్లాడుతూ, రైతులు ఈ చట్టంలోని ముఖ్య ఉద్దేశాలు మరియు నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. భూ రికార్డుల నవీకరణ ప్రక్రియలో రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ చట్టం వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మలుపు తిప్పుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జాయింట్ కలెక్టర్ శ్రీ వీరారెడ్డి మాట్లాడుతూ, భూ భారతి చట్టం రైతులకు ఒక వరం లాంటిదని అభివర్ణించారు. గతంలో భూముల హక్కులకు సంబంధించి ఉన్న అనేక సమస్యలకు ఈ చట్టం పరిష్కారం చూపుతుందని ఆయన అన్నారు. భూ రికార్డులన్నీ ఒకే వేదికపై అందుబాటులో ఉండటం వల్ల రైతులు సులభంగా తమ భూ వివరాలు తెలుసుకోవచ్చని, భూ లావాదేవీల్లో పారదర్శకత పెరుగుతుందని ఆయన వివరించారు. భూముల సరిహద్దుల విషయంలో తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను భూ భారతి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, వాటిని త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. జ్యోతికుమార్, ఎంపీడీవో రాజా త్రీ విక్రమ్, %=×% వెంకట్ రెడ్డి, నరేష్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ శోభ, జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవరెడ్డి, పాల డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, బిజెపి పార్టీ అధ్యక్షుడు వినోద్ నాయక్, మహిళా అధ్యక్షురాలు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు రైతులకు భూ భారతి చట్టం యొక్క ముఖ్య అంశాలను వివరించారు మరియు వారి సందేహాలను నివృత్తి చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

# ఈనెల 24న ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




- రాష్ట్ర ప్రభుత్వం మదర్ డైరీ కి 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేన ఇచ్చి ఆదుకోవాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి డిమాండ్ ...

నమస్తే హైదరాబాద్ :
పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం
ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మకూర్ మండలం కూరెళ్ల, పల్లెర్ల గ్రామాల్లోని మదర్ డైరీ పాల కేంద్రాల వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఒంటిపెంటి గోపాల్ రెడ్డి, వేముల బిక్షం, ఎరుకల స్వామి, ఎరుకల యాదయ్య, కొమ్మయిగూడెం యాదయ్య, నాయని కృష్ణారెడ్డి, బండి స్వామి, నోముల సుదర్శన్, నరసయ్య, కూరేళ్ల స్వామి, తండ మల్లేష్, గరిశకోట యాదగిరి, కన్నెబోయిన స్వామి, ఎండి షకీల్, జినుకల యాదయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు

## పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించిన రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ : మండల పార్టీ సమావేశంలో కుర్రారం గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంటపర్తి నరేందర్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ నాయకులు రేకులపల్లి భాస్కర్ రెడ్డి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.వీరిని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మేకల రమేష్ , సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసు రెడ్డి,మాజి అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి గారు జిల్లా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, పుట్ట వీరయ్య, దాచేపల్లి శ్రీను, గాండ్ల నర్సింగ రావు,గుజ్జ రామచంద్రం, భూక్యా శ్రీను నాయక్, మెండు భగవాన్ రెడ్డి,మార్క శివ,కోయ మధు,బొంగోని నర్సయ్య, ముత్యం రాజు, ఉప్పరి మల్లేశం, బూరుగు వెంకట్, రమేష్ నాయక్, భీమగాని శివ గౌడ్,భూరెళ్ల శ్రీనివాస్, సిల్వేరు ఆంజనేయులు, గణేష్ నాయక్, గణేష్ ముదిరాజ్, రాజం నగేష్ మరియు తదితరులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సన్మానం



నమస్తే హైదరాబాద్ : కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన విరూపాక శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడేం శ్రీనివాస్ రెడ్డి ,బేజగామ శివా రెడ్డి లు కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విరూపాక శ్రీనివాస్ రెడ్డికి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తూ కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులు కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు, కాంగ్రెస్ పార్టీతోనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరే విధంగా ప్రతి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలని వారు కోరారు.

# సినిమా



## అజిత్ అదరగొట్టేస్తున్నాడుగా..

కోలీవుడ్ హీరో అజిత్ కు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నారు అజిత్. మరోవైపు తనకు ఇష్టమైన కార్ రేసింగ్ పై దృష్టి సారిస్తున్నారు. గతంలో దుబాయ్ వేదికగా జరిగిన కార్ రేసులో అజిత విజయం సాధించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. ఇక తాజాగా అజిత్ మరో రికార్డ్ సృష్టించారు. ఇటీవల బెల్జియంలోని స్పా ఫ్రాంకోర్‌చాంప్స్ సర్క్యూట్‌లో జరిగిన కార్ రేస్‌లో అజిత్ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఈ కార్ రేసింగ్ లో అజిత్ కుమార్ టీం రెండవ స్థానంలో నిలిచి రికార్డ్ సృష్టించారు. భారతీయ మోటార్ స్పోర్ట్స్ కు ఇది చాలా గర్వకారణమైన క్షణం అంటున్నారు ఫ్యాన్స్. మరోవైపు అజిత్ కు సినీతారలు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇదిలా ఉంటే.. ఈ ఏడాది జనవరిలో జరిగిన 24 హెచ్ దుబాయ్ కారు రేసింగ్ లో పాల్గొన్న అజిత్ టీం మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇటీవల జరిగిన 12 హెచ్ రేసులోనూ మూడో స్థానంలో నిలిచింది. ఓవైపు కార్ రేసింగ్ లో పాల్గొంటూనే మరోవైపు తన సినిమాలపై ఫోకస్ చేస్తున్నారు అజిత్. విడాముయార్చి సినిమాతోపాటు గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. అజిత్ కుమార్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజిత్ కుమార్‌తో పాటు నటులు త్రిష కృష్ణన్, సునీల్, ప్రభు, ప్రసన్న, అర్జున్ దాస్ మరియు ప్రియా ప్రకాష్ వారియర్ నటించారు. ఇందులో అజిత్ సరసన త్రిష నటించగా.. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.




## ఈ నీరు అమృతం కన్నా పవర్‌ఫుల్..



బార్లీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీని గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ ఆరోగ్యానికి చాలామంచిది.. ఇది శరీరానికి ఎన్నో పోషకాలు అందించడంతోపాటు.. చల్లగా ఉంచుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో బార్లీ నీరు రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. శరీరాన్ని చల్లగా ఉంచడంతోపాటు.. నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. ఈ బార్లీ పానీయం డైలీ ఉదయం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి.బార్లీ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: బార్లీ నీరు ఫైబర్ %-% యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉంటుంది. గ్యాస్, గుండెల్లో మంటతో బాధపడేవారు క్రమం తప్పకుండా ఈ బార్లీ నీటిని తాగవచ్చు. ఇందులో ఫైబర్ ఉంటుంది.. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మలబద్ధకం సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది: వేసవిలో డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో బార్లీ నీటిని తాగడం ద్వారా మీరు ఈ సమస్యను నివారించవచ్చు. అంతేకాకుండా, ఈ డీటాక్స్ పానీయం వేడి వాతావరణంలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.మూత్రపిండాలు క్లీన్ అవుతాయి: బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి. ఇది మూత్రపిండాలలో ఏదైనా హానికరమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బార్లీలోని యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి.బరువు తగ్గుతుంది: బరువు తగ్గడానికి ఉదయం %-% మధ్యాహ్నం జిమ్‌కు వెళ్లేవారు ఇప్పుడు బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను గ్రహిస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.రక్తపోటు అదుపులో ఉంటుంది: మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నప్పటికీ బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. దానితో పాటు, మీరు తీసుకునే ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి. దీనివల్ల మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.డయాబెటిస్ లో మేలు చేస్తుంది: బార్లీలో ఫైబర్ ఉండటం వల్ల, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంటే డయాబెటిస్ తో బాధపడేవారు బార్లీ నీటిని తీసుకోవచ్చు.. అంతేకాకుండా, బార్లీ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.. కాబట్టి ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి.. భారతదేశంలో బార్లీ ట్రెండ్ కొత్తది కాదు. కానీ ఈ ధాన్యాన్ని ఉపయోగించి డీటాక్స్ నీటిని తయారు చేసే పద్ధతి కొంచెం ఆధునికమైనది. కానీ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా బార్లీ గింజలు లేదా పొడి వేసి రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, ఆ నీటిని మరిగించి, ఆ తర్వాత త్రాగాలి..


## ఓ తండ్రికి తెగ నచ్చేసిన ఈవీ స్కూటర్.



ఏథర్ 450ఎక్స్ జెన్2 ఎలక్ట్రిక్ స్కూటర్ ను కొనుగోలు చేసిన ఖాతాదారుడు, దానిపై తన అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. తన తండ్రి ఆ స్కూటర్ పై ఎంత అభిమానం పెంచుకున్నారో వివరించాడు. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఢిల్లీలో నివసించే పంకజ్ మాల్వియా 2022లో ఏథర్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను కొనుగోలు చేశాడు. అప్పుడే ఎలక్ట్రిక్ స్కూటర్లు మార్కెట్ లోకి నెమ్మదిగా విడుదలతూ ఉన్నాయి. అథర్ కంపెనీ కూడా కేవలం ప్రధాన నగరాల్లోనే విక్రయాలు ప్రారంభించింది. దీంతో పంకజ్ ఢిల్లీలో ఏథర్ స్కూటర్ ను కొనుగోలు చేసి, భోపాల్ లో ఉంటున్న తన తండ్రికి పంపించాడు. అయితే పంకజ్ తండ్రికి ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి అస్సలు తెలియదు. ఆయన ఎప్పుడు వాటిని నడవపలేదు. కొన్ని రోజుల పాటు ఏథర్ స్కూటర్ ను పంకజ్ తండ్రి ముట్టుకోలేదు. ఆయన అప్పటికే మరో కంపెనీకి చెందిన స్కూటర్ (పెట్రోలు వాహనం) వినియోగిస్తున్నారు. పంకజ్ రూ. 1.7 లక్షలు ఖర్చుపెట్టి ఏథర్ స్కూటర్ ను కొనుగోలు చేయడం ఆయనకు నచ్చలేదు. పైగా అది అనవసర ఖర్చు అని వ్యాఖ్యానించేవాడు.ఎలక్ట్రిక్ స్కూటర్ ఉపయోగాలను పంకజ్ తన తండ్రికి వివరిస్తూ ఉండేవాడు. దీంతో కాలానికి ఆయన ఆ స్కూటర్ ను నడపడం ప్రారంభించాడు. అనంతరం ఎప్పుడు దాన్ని వదలలేదు. ఏథర్ స్కూటర్ పనితీరు ఆయనకు ఎంతో నచ్చింది. ఇక తన పాత స్కూటర్ ను వదిలేశాడు. ఏథర్ స్కూటర్ తో పంకజ్ తండ్రి ప్రయాణం దాదాపు మూడేళ్లుగా సాగుతోంది. ఆయన ఇప్పటికి సుమారు 34,200 కిలోమీటర్లకు పైగా నడిపాడు. గతంలో తన పాత స్కూటర్ లో రోజుకు రూ.వంద పెట్రోలు నింపుకొనేవారు. ఇప్పుడు ఏథర్ 450 ఎక్స్ ను చక్కగా చార్జింగ్ పెట్టుకుని వినియోగించుకుంటున్నాడు.

పంకజ్ తండ్రికి ప్రారంభంలో ఏథర్ స్కూటర్ ట్రాకింగ్, ఫోన్ కనెక్టివిటీ ఫీచర్లు ఇబ్బందిగా అనిపించాయి. క్రమంగా వాటిని వినియోగించడం నేర్చుకున్నాడు. ఇప్పుడు ఆ స్కూటర్ ఫీచర్లపై పూర్తిగా అవగాహన వచ్చేసింది. ఆయన స్కూటర్ పై బయటకు వెళ్లినప్పుడు పంకజ్ ట్రాక్ చేస్తూ గమనిస్తాడు. మొత్తానికి పంకజ్ తండ్రి ఏథర్ స్కూటర్ కు అభిమానిగా మారిపోయాడు. ఏథర్ 450 ఎక్స్ బ్యాటరీ ఇంకా బలంగానే ఉందని, మరో రెండేళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంకజ్ తెలిపాడు. ఒక వేళ బ్యాటరీ పాడైపోతే తన తండ్రి కోసం ఏథర్ రిజ్టాను తీసుకుంటానని వెల్లడించాడు.

## డ్రెస్సింగ్ రూమ్‌లో విన్నింగ్ స్పీచ్ ఇచ్చిన హిట్‌మ్యాన్!



ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్‌పై ముంబై ఇండియన్స్ ఘన విజయం సాధించడంలో రోహిత్ శర్మ అద్భుతంగా రాణించాడు. ఒకపక్క రోహిత్ శర్మ ఫామ్ కోల్పోయాడని, అతని రోజులు మిగిలిపోయాయని విమర్శలు వెల్లువెత్తుతుండగా, మరోపక్క వాంఖడే స్టేడియం వెలుగుల్లో అతను తన క్లాస్‌ను మరోసారి నిరూపించాడు. తొలుత ప్రారంభ జట్టులో ఉండకపోయినప్పటికీ, ఇంపాక్ట్ సబ్‌గా వచ్చిన రోహిత్ శర్మ 45 బంతుల్లో 76 పరుగులు చేసి, పూర్తి ఆధిపత్యంతో మ్యాచ్‌ను ముగించాడు. 177 పరుగుల లక్ష్యాన్ని సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి కేవలం 9 ఓవర్లలో 114 పరుగుల అజేయ భాగస్వామ్యంతో సాధించడమే కాదు, %జూఖ%ను 9 వికెట్ల తేడాతో చిత్తు చేయడంతో ముంబై ఇండియన్స్‌కు ఇది మూడవ వరుస విజయం అయింది.ఆట అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్ శర్మ తన స్టైల్‌తో, గ్లాసెస్, క్యాప్ ధరించి ఇచ్చిన ప్రసంగం వైరల్ అయ్యింది. "మూడవ వరుసగా గెలుపు సాధించడం ఎప్పుడూ సులభం కాదు. జట్టుగా మేము కలిసికట్టుగా పనిచేస్తున్నాము. ఒక్క మ్యాచ్‌లో కాదు, గత మూడు మ్యాచుల్లోనూ మేము మైదానంలో సత్తా చాటుతున్నాం. మన పద్ధతిలో వినయంగా ఉండాలి, కానీ ప్రత్యర్థిని తుడిచిపెట్టే అవకాశం వచ్చినప్పుడు మిమ్మల్ని నిమ్మదిగా ఉంచకూడదు. అందరి నుంచి మంచి ప్రదర్శన వచ్చిందని," అంటూ రోహిత్ ఉత్సాహపూరితంగా టీమ్‌ను అభినందించాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..